సూర్య
www.suryaa.com

# Star Health net up by 25%

## స్టార్ హెల్త్ లాభం 25% జంప్

దేశంలో అతిపెద్ద స్టాండ్అలోన్ ఆరోగ్య బీమా సంస్థ స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలు నమోదు చేసింది. కంపెనీ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 25 శాతం పెరిగి రూ.550 కోట్లకు చేరగా, అండర్రైటింగ్ లాభం రూ.16 కోట్ల నుంచి రూ.111 కోట్లకు ఆరు రెట్లు పెరిగింది. స్థూల రాతపూర్వక ప్రీమియం 19 శాతం వృద్ధితో రూ.4,287 కోట్లకు చేరగా, తాజా రిటైల్ హెల్త్ ప్రీమియం 37 శాతం పెరిగి రూ.730 కోట్లుగా నమోదైంది.దకంపెనీ క్లెయిమ్ల పరిష్కారంలోనూ మెరుగైన పనితీరును కనబరిచింది. తొలి త్రైమాసికంలో 9.6 లక్షల క్లెయిమ్లను సెటిల్ చేయగా, రిటైల్ క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి 91 శాతానికి పెరిగింది. పాలసీ కొనసాగింపు 102 శాతానికి చేరగా, కస్టమర్ సంతృప్తిని సూచించే నెట్ ప్రమోటర్ స్కోర్ 65కు మె-రుగుపడింది.

డిజిటల్ వేదికల ద్వారా వ్యాపార విస్తరణపై కంపెనీ ప్రత్యేక దృష్టి సారించింది. డైరెక్ట్-టు-కస్టమర్ డిజిటల్ ఛానల్ ద్వారా తాజా రిటైల్ విక్రయాల్లో 16 శాతం వాటా నమోదవగా, ఈ విభాగంలో 142 శాతం వృద్ధి నమోదైంది. 97 శాతం కొత్త పాలసీలు డిజిటల్ మార్గంలో జారీ కావడం విశేషం. ప్రస్తుతం సంస్థకు దేశవ్యాప్తంగా 900కు పైగా శాఖలు, 8.5 లక్షలకు పైగా ఏజెంట్లు, 16 వేలకుపైగా నెట్వర్క్ ఆసుపత్రులు, 18,500 మంది ఉద్యోగులతో విస్తృత సేవా వ్యవస్థ ఉందని కంపెనీ తెలిపింది.